# ఐదేళ్లలో 7.5 లక్షల బ్యాంకు ఉద్యోగాలు

- 'సాక్షి, టైమ్' అవగాహనా సదస్సులో వక్తలు
- భారీగా తరలివచ్చిన అభ్యర్థులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం, న్యూస్‌లైన్: బ్యాంకింగ్ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉందని, వచ్చే ఐదేళ్లలో ఏడున్నర లక్షల ఉద్యోగాలు ఈ రంగంలో అందుబాటులోకి వస్తాయని టైమ్ ఇనిస్టిట్యూట్ కోర్సు డైరెక్టర్ మనోజ్‌శెట్టి చెప్పారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం బ్యాంక్ పీఓలు, క్లరికల్ పోస్టుల అభ్యర్థుల కోసం 'సాక్షి దినపత్రిక, టైమ్ ఇనిస్టిట్యూట్' సంయుక్తంగా అవగాహనా సదస్సు నిర్వహించాయి. పోటీ పరీక్షలకు సన్నద్ధమవడం... ఇంటర్వ్యూలను ఎదుర్కోవడం వంటి అంశాలపై అభ్యర్థులకు నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మనోజ్‌శెట్టి మాట్లాడుతూ... మూడేళ్ల నుంచి అత్యధిక ఉద్యోగాలు బ్యాంకింగ్ రంగంలోనే లభిస్తున్నాయన్నారు. నూతన పద్ధతుల్లో అడుగుతున్న ప్రశ్నలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు.



సదస్సులో ప్రసంగిస్తున్న ప్రసాద్... హాజరైన అభ్యర్థులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ మాజీ మేనేజర్ కేఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో మంచి అవకాశాలతో పాటు ఉద్యోగ భద్రత, ఆకర్షణీయమైన వేతనం, గౌరవం, సంతృప్తి లభిస్తాయన్నారు. టైమ్ ఇనిస్టిట్యూట్ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు మహ్మద్ హిదైతుల్లా, రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. బ్యాంక్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు వందల సంఖ్యలో హాజరయ్యారు.

## సందేహాలు తీరాయి



బ్యాంకింగ్ పరీక్షలపై మాలో ఉన్న సందేహాలు ఈ సదస్సుతో తొలగిపోయాయి. ప్రతి అంశాన్ని విపులంగా వివరించారు. నా కాన్ఫిడెన్స్‌ను పెంచింది. ఇలాంటి సదస్సులు మాలాంటివారికి ఎంతో మేలు చేస్తాయి. - సంధ్య, బీఎస్సీ

## కొత్త విషయాలెన్నో తెలిశాయి

బ్యాంక్ పీఓ పరీక్షలకు సన్నద్ధమవుతున్నా. ఈ సదస్సులో తెలియని విషయాలెన్నో అర్థమయ్యే రీతిలో చెప్పారు. అవకాశాలు ఉన్నాయో, ప్రిపరేషన్ ఎలా ఉండాలో చక్కగా వివరించారు. 'సాక్షి'కి ధన్యవాదాలు.

- బలరామ్‌రెడ్డి, ఎంసీఏ విద్యార్థి